

యువజనోత్సవాల్లో సత్తా చాటాలి : కాకాణి

మాట్లాడుతున్న మంత్రి 'కాకాణి'

ప్రజాశక్తి-నెల్లూరు :జాతీయస్థాయిలో జిల్లా కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేసేలా జిల్లాలోని విద్యార్థులందరూ యువజన ఉత్సవాల్లో తమ సత్తా చాటాలని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని వెంకటేశ్వర కస్తూరిబా కళాక్షేత్రంలో యువజన సర్వీసుల శాఖ, సెట్నల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి యువజన ఉత్సవాలను జడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ తో కలిసి మంత్రి ప్రారంభించారు.ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ భావి భారత నిర్దేశకులు యువతేనని, ఆ దిశగా యువశక్తి దేశాభివద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. యువజన ఉత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులు చేసిన నత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. డిఆర్వో వెంకటనారాయణమ్మ, సెట్నల్ సిఇఒ పుల్లయ్య, జిల్లా యువజన అధికారి మహేందర్ రెడ్డి, సమాచార శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రతి రోజూ ఈదారిలో కష్టాలే..!

రోడ్డు ఎక్కితే జేబుకు చిల్లు -అద్దెకు జెసిబిలు

వాహనదారులు వేగంగా, గుంతలు లేకుండా గమ్యస్థానం చేరుకోవాలని భావిస్తారు.. అవకాశం లేక భారీ వాహనాలు ఆ దారిలో వెళ్లాలనుకుంటాయి.. ఇప్పుడు ఆ దారిలో వెళ్లాలంటే డ్రైవర్లు వణికిపోతున్నారు..ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆరోడ్డు మొత్తం గుంతలు పడిపోయాయి..లారీలు, భారీ వాహనాలు గుంతల్లో పడి దెబ్బతింటున్నాయి. రోడ్డు పక్కనే జెసిబిలు అద్దెకు పెట్టుకుంటున్నారు. గుంతలో పడ్డ వాహనాన్ని బయటకు తీయడానికి ఒక్కో జెసిబికి రూ.1000 వసూలు చేస్తున్నారు. ఈ దారిలో వెళ్లిన దానికి భారీగా ఖర్చు అవుతోంది. ద్విచక్రవాహనదారులు, కార్లు, ఆటోలు అటు వైపు వెళ్లడానికి బయపడిపోతున్నారు ఇదెక్కడో మారుమూల పల్లెటూరుల్లో కాదు. నెల్లూరు నగరం నడిబొడ్డున అపోలో ఆస్పత్రి నుంచి జాతీయ రహదారి వెళ్లే మార్గం దుస్థితి.

ఈ రహదారిలో పెద్ద గుంతలు ఇలా...

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :రహదారులు ప్రగతికి చిహ్నాలు, ప్రభుత్వ పనితీరుకు సూచికలు, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు పెద్ద పీట వేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్లక్ష్యం చేస్తుంది. జిల్లా వ్యాపితంగా గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి రోడ్లు అధ్వానంగా మారుతున్నాయి. మూడేళ్ల నుంచి కనీసం ప్యాచ్ వర్కులు వేయడానికి నిధులు రావడం లేదు. ప్రధాన రహదారుల్లో వెళ్లాలంటే వాహనదారులు హడలిపోతున్నారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రాతినిత్యం వహిస్తోన్న గొలగమూడి నుంచి సర్వేపల్లి రోడ్డులో మరింత దారుణంగా ఉంది. ఒక వాహనం ఎదురుగా వస్తే, మరో వాహనం చెట్లలోకి వెళ్లాల్సిన పరిస్థితి. పెద్ద పెద్ద గుంతల్లో ఇబ్బందులు పడుతు న్నారు. నెల్లూరు–కొత్తకోడూరు, గూడూరు –రాపూరు, గూడూరు–వెంకటగిరిలో కొంత భాగం, నెల్లూరు–పాత వెల్లంటి, రోడ్డు, కావలి– తుమ్మలపెంట, జిల్లా మొత్తం ఎటూ వైపు చూసినా ఇలాంటి పరిస్థితులున్నాయి. ప్రభుత్వం నుంచి ప్యాచ్‌వర్కులకు సైతం నిధులు రావడం లేదు. ఎంఎల్‌ఎలు పదేపదే అడిగినా రాజధాని నుంచి నిధులు రావడం లేదు. ఇది ఒక్కరోజు సమస్య కాదు. మూడేళ్ల నుంచి ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ప్రమా దాలకు కేంద్రంగా ఉంటున్నాయి.

ఈ రోడ్డు ఎక్కితే జేబుకు చిల్లు..!

నెల్లూరు నగరంలోని అపోలో ఆసుపత్రి నుంచి నారాయణ ఇంజినీరింగ్ కాలేజ్ మీదుగా జాతీయ రహదారిని కలిపే రోడ్డు మూడేళ్ల నుంచి అధ్వాన్నంగా మారింది. ఈ రోడ్డు ద్వారా భారీ వాహనాలు నిత్యం తిరుగుతున్నాయి. కృష్ణపట్నం నుంచి జాతీయ రహదారి వెళ్లే వాహనాలు ఈ దారిలో వస్తున్నాయి. పెద్ద పెద్ద గుంతలు పడుతుండడంతో గ్రావెల్ వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు మొత్తం గుంతలు పడ్డాయి. గత నెల 29న జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి అంబటి రాంబాబు రూ.60 లక్షలతో

అధ్వాన్నంగా ఉన్న రహదారి

నూతన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి ఇప్పుడు ఎలాంటి పనులు జరగలేదు. గత వారం రోజుల నుంచి మరిదారుణంగా మారాయి. గుంతల్లో భారీ వాహనాలు పడి దెబ్బతింటున్నాయి. గుంతల్లో పడ్డ లారీలను బయటకు తీయడానికి అక్కడే జెసిబిలను సిద్ధం చేసిపెడుతున్నారు. జెసిబి లారీని బయటకు తీస్తే రూ.1000 వసూలు చేస్తున్నారు. రెండు రోజుల క్రితం ఒక్క లారీ ఇరుక్కుపోవడంతో మూడు జెసిబిలు బయట తీశాయి. అందుకోసం లారీ డ్రైవర్ రూ.3వేలు ఖర్చు చేశారు. అప్పటి నుంచి జెసిబిలు అక్కడే మకాం వేశాయి. వాహనాలు ఇరుక్కుపోతే బయటకు తీయడానికి జెసిబిలు సిద్ధంగా ఉంటున్నాయి. శనివారం మున్సిపల్ అధికారులు భారీ గేటు ఏర్పాటు చేసి, భారీ వాహనాలను అటు వైపు వెళ్లకుండ కట్టడి చేశారు. గుంతలు మాత్రం అలాగే ఉన్నాయి. ఈ రోడ్డు ఎప్పుడు బాగుపడుతుందా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

అపోలో ఆసుపత్రి సమీపంలో గుంతలో ఇరుకున్న లారీని మూడు జెసిబిలు బయటకు తీస్తున్న దృశ్యం

ఓట్ల వెరిఫికేషన్‌లో అవకతవకలు

ప్రజాశక్తి-నెల్లూరు :శాసనమండలి ఎన్నికల ఓట్ల నమోదులో జరిగిన అక్రమాలపై, ఓట్లవెరిఫికేషన్ సందర్భంగా జరుగుతోన్న లోపాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఎంఎల్‌సి ఎన్నికల ఓట్ల నమోదులో బోగస్ సర్టిఫికెట్లతో నమోదు జరిగిందని, ఉపాధ్యాయ ఓట్ల నమోదులో అధికార పార్టీ అండతో కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నిబంధనలను ఉల్లంఘించి నమోదు చేశారన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ రిజిస్ట్రార్ నిబంధనలకు విరుద్ధంగా కౌంటర్ సైన్ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, వీటిపై విచారణ జరపాలని నాయకులు కలెక్టర్‌ను కోరారు. అధికార పార్టీ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయనున్న పి.చంద్రశేఖర్ రెడ్డి క్రాస్ స్వచ్ఛంద సంస్థ, కలెక్టరు ఎన్నికల ప్రచార వీడియోలో వాడుకుంటున్నారని, ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. సదరు వీడియోలను సమర్పించడం జరిగింది. ఓట్ల నమోదు వెరిఫికేషన్ సందర్భంగా బిఎల్‌ఓలు చేయాల్సిన పనులకు వాలంటీర్లను, అధికార పార్టీ ప్రజాప్రతినిధులను వినియోగించి వెరిఫికేషన్‌లో కూడా అక్రమాలకు పాల్పడుతున్నారని వాటిని నివారించాలన్నారు. కొండమండి అధికారులు, బిఎల్‌ఓలు ఎన్నికల కమిషన్ ఉత్తర్వులకు విరుద్ధంగా ఓటర్లను ఆఫీసులకు రమ్మని ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఫోటోలు సమర్పించాలని కోరడం, రెసిడెన్స్ సర్టిఫికెట్ ప్రూఫ్ ఉంటేనే ఓటు ఉంటుందని చెప్పడం ద్వారా ఓటర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ సమస్యలన్నింటిపై తగు ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల అధికారికి సైతం ఈ వినతి పత్రాలను అందజేస్తున్నామన్నారు. ఎన్నికల కమిటీ కన్వీనర్ ఎం.మోహన్ రావు, ఉద్యోగ సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ ఆర్.నగేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి.దయాకర్, ఎస్. స్వరాజ్ బాబు ఈ ప్రతినిధి వర్గంలో ఉన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు చేయూత

నెల్లూరు సమాజంలో ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు సాధారణ వ్యక్తుల జీవనం సాగించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ వారికి అన్ని రకాల చేయూత అందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నడుస్తున్న భవిత కేంద్రాలలో గల ప్రత్యేక అవసరాలు గల 394 మంది పిల్లలకు రూ. 19.07 లక్షల విలువగల 6 రకాల ఉపకరణాలను మంత్రి ఉచితంగా పంపిణీ చేశారు. జాయింట్ కలెక్టర్ కూర్మానాధ్, జడ్‌పి సిఈఓ చిరంజీవి, విద్యా శాఖ జాయింట్ డైరెక్టర్స్ మువ్వా రామలింగం, సుబ్బారావు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సిహెచ్ ఉషారాణి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏ.డి నగరాజకుమారి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, పాల్గొన్నారు.

జగనన్న లే అవుట్‌లో పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు :నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ప్రతీ శనివారం నాడు "హౌసింగ్ డే" సమీక్షలు నిర్వహిస్తామని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. శనివారం స్థానిక 53 వ డివిజన్ వెంకటేశ్వరపురంలోని జగనన్న కాలనీ లే అవుట్లను అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. హౌసింగ్ విభాగం డి.ఈ, ఏ.ఈ, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాకు జాతీయ పురస్కారం

ప్రజాశక్తి-నెల్లూరు :కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు నేతత్వంలో జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు చేసిన కషికి ఫలితంగా జాతీయ ఉత్తమ మెరైన్‌పురస్కారానికి జిల్లా ఎంపికైంది. మత్స్య సంపద పెంపొందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ పురస్కారాన్ని జిల్లాకు అందజేయనున్నది.

విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : స్థానిక అంకమ్మ తల్లి ఆలయ పునర్ నిర్మాణం కోసం ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి కృషి చేస్తున్నారు. యాత్రికులు తమకు తోచిన విధంగా కానుకలు సమర్పిస్తున్నారు. అమ్మవారి పాదాలు చెంత ఉండే సువర్ణ యంత్రానికి శనివారం నిరంతరం సాయిబాబా సేవలో ఉండే ఉండవల్లి నరసింహారావు భార్య వెంకటేశ్వరమ్మ ఐదు గ్రాముల బంగారు యంత్రానికి రూ.25,116లను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎని మిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. మంచిరాజు మురళీమోహన్, ఎంమాల్యాద్రి పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి..

ప్రజాశక్తి -కందుకూరు : డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఒంగోలులో జరిగే ఎపిమున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు కోరారు. స్థానిక దివి లింగయనాయుడు పార్కు వద్ద మున్సిపల్ కార్మికుల ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటి దాసు మాట్లాడారు. ఏఐటియూసి ప్రకాశం జిల్లా అధ్యక్షులు పివిఆర్ చౌదరి, నాయకులు బి సురేష్ బాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే రవణమ్మ, పులి నాగేశ్వరరావు, మండ మహేంద్ర ,మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : కెనరా బ్యాంక్ 117వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో ఎస్‌సి, ఎస్‌టి బాలికలకు మెరిట్ స్కాలర్‌షిప్‌లను అందజేసినట్లు కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ టి.రాహుల్ తెలిపారు. బాలికలు ఉన్నత పాఠశాలలో 5, 6, 7 చదువుతున్న ముగ్గురు బాలికలకు ఒక్కొక్కరికి రూ.2500, 8, 9, 10 చదువుతున్న ముగ్గురు బాలికలకు ఒక్కొక్కరికి రూ.5000 చొప్పున అందజేసినట్లు తెలిపారు. కెనరా బ్యాంక్ మేనేజర్ ఎం.ప్రదీప్, హెచ్‌ఎం ద్వారకా రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారులు ఎంపిక

ప్రజాశక్తి -కందుకూరు : జగనన్న క్రీడా సంబరాలు జరుపుతున్న సందర్భంగా ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సహకారంతో శనివారం కందుకూరు నియోజకవర్గ సిఎం కప్ కబాడీ, వాలీబాల్, క్రికెట్ జట్ల ఎంపిక స్థానిక టిఆర్ఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో స్పోర్ట్స్ అథారిటీ నెల్లూరు ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహించారు. డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, స్పోర్ట్స్ అథారిటీ కోచ్ కోటయ్య ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుండి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పిఇఇ కరుణాకర్, ఐజాక్, నాగరత్నం, రాజ్య లక్ష్మి, ఆదిలక్ష్మి ,సుబ్రహ్మణ్యం, జీవన్ కుమార్ , రవీంద్ర పాల్గొన్నారు.

టిడిపి సమావేశానికి 'ఇంటూరి, దివి హాజరు

ప్రజాశక్తి -కందుకూరు :మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం శనివారం జరిగింది. కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎంఎల్‌ఎ దివి శివరాం హాజరయ్యారు. పార్టీ నిర్ణయించిన 'ఇదేం ఖర్మ' కార్యక్రమాన్ని త్వరలో కందుకూరు నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో ప్రారంభిస్తామని ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -కందుకూరు : మరమ్మతులకు గురైన కందుకూరు విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి కోవూరు మీదుగా పందలపాడు వరకు 10 కిలోమీటర్ల రోడ్డు రహదారికి 1.58 కోట్లతో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం పట్ల కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు ఎంయల్‌ఎ మహీధర్ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యేకు కోవూరు గ్రామస్తుల తరపున సర్పంచ్ ఆవుల మాధవరావు ధన్యవాదాలు తెలిపారు.

గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి -ఉలవపాడు : 55 వ జాతీయ గ్రంథాలలయ వారోత్సవాలలో భాగంగా శనివారం ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు దిశ చట్టంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 185 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారం పాటు జరిగిన వివిధ రకాల సాంస్కతిక కార్యక్రమాలలో గెలుపొందిన విజేతలకు వారోత్సవాల ముగింపు వేడుకలలో బహుమతులు అందజేయనున్నారు. ముగింపు వేడుకలను కూడా జయప్రదం చేయవలసిందిగా గ్రంథపాలకుడు డి.కోటేశ్వరరావు కోరారు.

పామాయిల్ సాగుకు శ్రీకారం

పొదలకూరు : మండలంలోని ప్రభగిరిపట్నంలో జిల్లాలోనే మొదటిసారిగా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పామాయిల్ సాగును శనివారం రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన రెడ్డి ప్రారంభించారు. రైతులకు సబ్సిడీపై పామాయిల్ మొక్కలు పంపిణీకి సంబంధించి మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. మంత్రి కాకాణి మాట్లాడుతూ ఉద్యాన పంటల వల్ల రైతులకు ఎన్నో లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఉద్యానవన శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు గోగిరెడ్డి గోపాల్ రెడ్డి, పోల్ రెడ్డి, పెంచల ప్రసాద్, విజయ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జిఒ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

పొదలకూరు :పొదలకూరు తాలూకా ఎన్‌జిఒ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం జరిగింది . ఇరిగేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నిక కార్యక్ర మంలో ఎన్నికల అధికారిగా తోట మల్లిఖార్జున రావు, సహాయ ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగుండ్ల మధు వ్యవహరించారు. ఎపి ఎన్జీవోస్ అసోసియేషన్ పొదలకూరు తాలూకా అధ్యక్షులుగా కె. శ్రీనివాసులు కార్యదర్శిగా నేలపాటి. చిరంజీవులు అసోసియేట్ అధ్యక్షులుగా టి. సౌభాగ్యవతి, కోశాధికారిగా. కె. కామక్షమ్మ ఉపాధ్యక్షులుగా రకె. అనురాధ, రఘురామయ్య, శ్రీహరి ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా. రామయ్య, సందీప్, నాగేశ్వరరావు, మహిళా సంయుక్త కార్యదర్శిగా రాధకుమారిని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు.

ఇన్‌ఛార్జి సర్వేయర్‌గా వెంకటేశ్వర్లు

పొదలకూరు :పొదలకూరు మండల ఇన్ ఛార్జ్ సర్వేయర్‌గా లాలి వెంకటేశ్వర్లు శనివారం భాద్యతలు చేపట్టారు. ఈయన రాపూరు యూనిట్ తెలుగు గంగ ప్రాజెక్టు లో స్పెషల్ సర్వేయర్ గా విధులు నిర్వర్తిస్తూ ఉన్నారు. పొదలకూరు ఇన్ ఛార్జ్ మండల సర్వేయర్‌గా ఇక్కడికి వచ్చారు. పొదలకూరు మండలంలోని పులికల్లు గ్రామంలో సమగ్ర భూ సర్వేలో భాగంగా డ్రోన్ సర్వే చేపట్టారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి -పొదలకూరు :పొదలకూరు పట్టణంలో శనివారం ఐదో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. గేట్ సెంటర్ రాంనగర్, అగచాట్లపురంలో మంత్రికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అగచాట్లపురంలో పలు అభివద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. 80 లక్షలతో అంతర్గత రోడ్లు, విశ్రాంత ఉద్యోగుల భవనము, వాటర్ ప్లాంట్, అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించారు.

బాలుడిపై పందులు దాడి

నెల్లూరు :స్థానిక వెంకటేశ్వరపురం, గాంధీగిరిజన కాలనీ ప్రాంతంలో శనివారం ఇంటి ఆవరణలో ఆడుకుంటున్న ఓ చిన్నారిని పందులు ఈడ్చుకెళ్లాయి. అంతలో కుటుంబ సభ్యులు స్పందించడంతో ప్రమాదం తపింపది. ఈ ఘటనలో ఆ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం తెలుసుకున్న పందుల పెంపకం దారులు అక్కడికి వచ్చారు. అధికారులకు ఫిర్యాదు చేయొద్దని, అందుకు నగదు అందజేస్తామని చెప్పినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇటువంటి ఘటనలు గతంలోనూ ఇదే ప్రాంతంలో రెండు సార్లు జరిగాయని, ఇది మూడో సారి జరిగిందని, తమ బిడ్డ ప్రాణాలు పోయి ఉంటే అందుకు జవాబుదారీ ఎవరని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి ఈ ప్రాంతం పందులు సంచారం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలకు కోరుతున్నారు.

చోరీ కేసుల్లో నిందితుడు అరెస్టు

నెల్లూరు :విలాసాలకు అలవాటు పడి చోరీలకు పాల్పడతూ తప్పించుకుతిరుగుతున్న వాయిల వెంకటేశ్వర్లు అనే మాయగాడిని సంతపేట పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ. 7 లక్షల విలువ చేసే సొత్తును స్వాధీనం చేసుకున్నారు. శనివారం మీడియాకు వివరాలు వెల్లడించారు. కావలి రూరల్ మండలం పట్టపుపాళెం,చిన్ననట్టు ప్రాంతానికి చెందిన వాయిల వెంకటేశ్వర్లు (29) పలు కేసుల్లో జైలు శిక్ష అనుభవించాడు. ఈ క్రమంఠ ఈ నెల 9వ తేదిన వినీత సాయి జూవెలరీ షాపు యజమానికి మాయమాటలు చెప్పి మూడు బంగారు చైన్లు, మూడు ఉంగరాలు, ఒక బ్రాస్‌లైట్ (122 గ్రాములు) అపహరించాడు. 17వ తేదిన రాత్రి 7 గంటల సమయంలో రంగనాయ కులపేట రైల్వే గేటుకు, రైల్వే స్టేషన్‌కు మధ్యలో స్కూటర్‌పై వెళ్తున్న వ్యక్తిని కత్తితో బెదిరించి బైక్‌ను తీసుకొని పారి పోయినట్లు పోలీసు విచారణలో నిందితుడు అంగీకరించారన్నారు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న రూ.7 లక్షల విలువచేసే సొత్తును కోర్టుకు అప్పగిస్తున్నామన్నారు.

'స్వచ్ఛత' ర్యాలీ ప్రారంభం

పొదలకూరు :మండలంలోని పులికల్లు గ్రామ పంచాయతీలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. పంచాయతీ ప్రెసిడెంట్ సుబ్బమ్మ, నాయకులు పెంచలరెడ్డి,నారాయణరెడ్డి "స్వచ్ఛత రన్"ని జెండా ఊపి ప్రాంభించారు. పంచాయతీ సెక్రటరీ మాధవి మాట్లాడారు. పారిశుధ్య నిర్వహణపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారుమహమ్మదాపురం గ్రామంలోనూ ర్యాలీ జరిగింది. ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కసనా నాయక్ మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ పాల్గొన్నారు.

గుడ్లూరు :మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా గుడ్లూరులో సచివాలయ సిబ్బంది శనివారం ర్యాలీ చేపట్టారు. బస్టాండ్ వద్ద జరిగిన పంచాయతీ కార్యదర్శి మహేష్, గ్రామ సర్పంచ్ పాలకుర్తి శంకర్ పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు: తోటపల్లిగూడూరు మండలంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఇస్కపాలెంలో ఈఇపిఆర్డి నారాయణ రెడ్డి పర్యవేక్షణ లో జరిగిన వేడుకలకు ఎంపిడిఒ హేమలత ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు.

బ్రెస్ట్ ఫీడింగ్ రూమ్ ప్రారంభం

మొక్క నాటుతున్న ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి -కందుకూరు :స్థానికఆర్‌టిసి డిపో ఆవరణంలో బ్రెస్ట్ ఫీడింగ్ రూమ్ (తల్లులు చంటి బిడ్డలకు పాలిచ్చు గదిని) శనివారం ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ గది నిర్మాణానికి సహ కరించిన దాత దాతత్వాన్ని ఆయన ప్రశంసించారు. ఆర్టీసీ గ్యారేజీ ఆవరణంలో మామిడి మొక్కను నాటారు. ఆర్‌టిసి డిఎం పెద్దన్న శెట్టితో మహీధర్ రెడ్డి మాట్లాడుతూ సుదూర ప్రాంతాలకు సకాలంలో సౌకర్యవం తమైనటువంటి ఆర్‌టిసి బస్సులను నడపాలని సూచించారు. సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పంపిణీకి ఏర్పాట్లు


మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ, సబ్ కలెక్టర్

ప్రజాశక్తి -కందుకూరు :రామాయపట్నం పోర్ట్ నిర్మాణం కింద నిర్వాసితుల య్యేవారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని అందజేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి, సబ్ కలెక్టర్ శోభిక చెప్పారు. ఆర్‌డిఒ కార్యాలయంలో రామాయపట్నం పోర్ట్ నిర్వాసి తులతో శనివారం సమావేశం జరిగింది. సమావేశంలో మొండి వారి పాలెం గ్రామానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు. ఎంఎల్‌ఎ మహీధర్ రెడ్డి, సబ్ కలెక్టర్ శోభికా మాట్లాడుతూ మొండివారిపాలెం లో 83 కుటుంబాలకు చెందిన 111 మంది లబ్ధిదారులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద 23 కోట్ల రూపాయలు చెల్లించటానికి ఒప్పందం చేసుకున్నారు. డిసెంబర్3న రూ. 23 కోట్లు నిర్వాసితులకు అందజేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అదే రోజు నిర్వాసితుల పునరావాసాలకు కూడా లే అవుట్ లో శంకుస్థాపన చేయడానికి సమావేశంలో నిర్ణయించారు. పోర్టు లైసెన్ ఆఫీసర్ ఐవీ రెడ్డి పాల్గొన్నారు.

'బిఆర్ ఆక్స్‌ఫర్డ్'లో అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు: పట్టణంలోని మాచవరం రోడ్డులో ఉన్న బిఆర్ ఆక్స్ ఫర్డ్ జూనియర్ కళాశాలలో శనివారం ప్రముఖ జాతీయ స్థాయి మోటివిస్ట్ అబ్దుల్ అజీజ్ విద్యార్థులకు మోటివేషన్ తరగతి నిర్వహించారు. విద్యార్థులకు ఎన్నో మంచి విషయాలను వివరించారు. ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ నరేంద్రబాబు ,బాల భాస్కరరావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోపణలు సరికాదు : వైసిపి

ప్రజాశక్తి -కందుకూరు : సిఎం జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి నారా చంద్రబాబు నాయుడు ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడు తున్నారని వైసిపి కందుకూరు పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ ,న్యాయవాది కిషోర్ చెప్పారు. శనివారం వైసిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కర్నూలు జిల్లా పర్యటనలో సిఎంపై చంద్రబాబు చేసిన ఆరోపణలను ఖండించారు. గణేష్ గంగిరెడ్డి, గేర మనోహర్, కామాక్షి నాయుడు పాల్గొన్నారు.

విత్తనాలు పంపిణీకి సిద్ధం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం:మండలంలోని రైతుభరోసా కేంద్రాల్లో నాణ్యమైన శనగ విత్తనాలు రైతులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి ఎం హేమంత్ భరత్‌కుమార్ శనివారం తెలిపారు. జెజి11 రకం విత్తనాలు 54.5, కాక్2 రకం 723 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనా్రు.

బియ్యం వితరణ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో ప్రతి శనివారం భక్తులకు జరిగే అన్నదానం కార్యక్రమానికి లింగసముద్రం మండలం, రామకృష్ణాపురం గ్రామస్తులు శనివారం బియ్యం అందజేశారు. కార్తీకమాసంలో బియ్యం అందజేయాలని గ్రామస్తులు భావించారు. ఈ నేపథ్యంలో 51 బస్తాలు (25కేజీలు చొప్పున) సేకరించి మాల కొండకు తీసుకొచ్చారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కెబి శ్రీనివాసరావు సమక్షంలో అందజేశారు. ఇక్కడకు వచ్చిన యాత్రికుల ఆకలి తీర్చేందుకు తమవంతు సాయం చేయడం పట్ల సంతోషంగా ఉందని గ్రామస్తులు తెలిపారు.

బియ్యం అందజేస్తున్న దృశ్యం

విద్యార్థుల సమస్యలపై పోరుబాట : టిఎన్‌ఎస్‌ఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు :సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థుల సమస్యలపై తెలుగు నాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ (టిఎన్‌ఎస్‌ఎఫ్) పోరు బాటను నిర్వహించనుందని టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ అమల్లా పేర్కొన్నారు. శనివారం నగరంలోని టిడిపి కార్యాలయంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా కమిటీ విలేకర్ల సమావేశం నిర్వహించారు. పోస్టర్ ను టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. టిఎన్‌ఎస్‌ఎఫ్ నేతలు షేక్ వసీం, రమేష్ రెడ్డి, వెంకయ్య, నవీన్ కుమార్, నౌషాద్, రవీంద్ర, సురేష్ పాల్గొన్నారు.

సచివాలయంలో కమిషనర్ తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు : వర్షాకాలపు సమస్యలను దష్టిలో ఉంచుకుని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు స్థానికంగా మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు కషి చేయాలని కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 53 వ డివిజన్ వెంకటేశ్వరపురం సచివాలయాన్ని కమిషనర్ శనివారం సందర్శించారు.

అర్హులు ఓటు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చక్రధర్ బాబు ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఎలెక్టోరల్ రోల్స్ 2023 లో భాగంగా శని, ఆదివారాల్లో కాంపెయిన్ డే ను ఏర్పాటు చేశామని, అర్హులైన వారంతా నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కమిషనర్ హరిత పిలుపు నిచ్చారు. స్పెషల్ కాంపెయిన్ డే ను నిర్వహిస్తున్న స్థానిక వెంకటేశ్వరపురం ఐ.టి.ఐ కళాశాలను కమిషనర్ అధికారులతో కలిసి శనివారం సందర్శించారు.

ఉద్యోగుల సమస్యలపై చర్చ

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని రాంజీ నగర్ ప్రాంతంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో శనివారం జిల్లా శాఖ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వై రమణారెడ్డి అధ్యక్షత వహిం చగా రాష్ట్ర కార్యదర్శి జి .శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి వై మల్లికార్జున మాట్లాడారు. ఏపిజిఈఏ జిల్లా శాఖ సభ్యులు మునిరెడ్డి, సుజాతా బాయి, విజయనిర్మల, చింగీషా, మధుబాబు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

25, 26 తేదీల్లో పార్లమెంట్ మార్చ్

ప్రజాశక్తి-నెల్లూరు : ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో 25, 26న ఢిల్లీలో పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ తెలిపారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం లో పార్లమెంట్ మార్చ్ కార్యక్రమం జయప్రదం చేయాలంటూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి హాజరయ్యారు.ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా,టి.యన్. యస్.ఎఫ్. నగర అధ్యక్షుడు ఆషిక్,ఏ.పి.విద్యార్థి జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు పి.ఆదిత్య సాయి,నవ్యాంధ్ర జెఏసి లీలామ్షెహన్, ఎపియస్యు రాష్ట్ర కార్యదర్శి చైతన్య ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ కిశోర్,నగర అధ్యక్షకార్య దర్శులు శివమ్ , వరుణ్ పాల్గొన్నారు.

కూరగాయల సాగుపై అవగాహన

వలేటివారిపాలెం :మండలంలోని బొంతవారిపాలెంలో కూరగాయల సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్యానవన శాఖ అధికారులు శనివారం శిక్షణ నిర్వహించారు. జిల్లా స్టైంటిస్ట్ విజయభాస్కర్ జాగ్రత్తలను వివరించారు. రైతులు గ్రూపులు ఏర్పాటు చేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను హరితపుత్ర రైతు ఉత్పత్తిదారుల సంఘం సిఇఒ ధనుంజయ తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారి బ్రహ్మసాయి, సంఘం డైరెక్టర్లు చల్లా మహేష్, సాదం రామయ్య, సిబ్బంది ఆరితోటి రమేష్, రైతులు ఎ సుధాకర్ పాల్గొన్నారు.

'ఝాన్సీ' పోరాట పటిమ ఆదర్శనీయం

ప్రజాశక్తి -ఉలవపాడు :ఉలవపాడులో స్త్రీ శక్తి దివస్‌ను పురస్కరించుకొని జివిఎస్‌యం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఝాన్సీ లక్ష్మీ బాయి జయంతిని ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ వారు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జివి సుధారాణి మాట్లాడారు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, ఐక్యుఏఎస్ కోఆర్డినేటర్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

'ఇందిర'కు ఘన నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు ఇందిరా గాంధీ 105వ జయంతిని పురస్కరిం చుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్‌టిసి బస్టాండ్ ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. :పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ , రత్నమ్మ చారిటబుల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 105వ జయంతి నిర్వహించారు.

భూసమస్యలు పరిష్కరించాలి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : గ్రామాల్లో నెలకొన్న భూసమస్యలను పరిష్క రించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంఎల్‌ఎ ఎం మహీధర్‌రెడ్డి సూచించారు. మండలంలోని చుండి పంచాయతి కాకర్లవారి పాలెం గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం మూడేళ్లలో అందించిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. భూములకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తహశిల్దార్ సుందరమ్మకు సూచించారు.అనంతరం ఎస్‌టి కాలనీని పరిశీలించారు. నివేశనస్థలాలు మం జూరు చేశారని,ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.

ఉద్యోగులు బాధ్యతగా పని చేయాలి

ఉద్యోగులు బాధ్యతగా పని చేయడం నేర్చుకోవాలని ఎంఎల్‌ఎ మహీధర్‌రెడ్డి తెలిపారు. సచివాలయ ఉద్యోగులు క్షేత్రపరిశీలన చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా ప్రభుత్వం ఇస్తున్న రూ. 20 లక్షలతో పాటు, అదనంగా మరో పది లక్షలు నిధులు చుండి పంచాయితికి కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. సర్పంచ్ ఇరపని సతీష్, ఎంపిటిసి చౌడబోయిన యానాది, జడ్పీటిసి ఇంటూరి భారతి, ఎంపిపి పొనుగోటి మౌనిక, పోలినేనిపాలెం ఎంపిటిసి చింతలపూడి రవీంద్ర, వివిపాలెం పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి రమేష్‌బాబు, వైసిపి నాయకులు ఇరపని అంజయ్య, కంచర్ల బాలాజి, ఇంటూరి హరిబాబు, వీరాస్వామి, అనుమోలు వెంకటేశ్వర్లు, వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిడిఒ షేక్ రఫీక్ అహ్మద్, ఎఇ మధుబాబు పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్‌ఎ

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం కావలి పట్టణం శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ఆవరణంలో పేద పిల్లలకు విద్య, వైద్యం, సంరక్షణ విభాగం ద్వారా 18 మంది పేద పిల్లల సంరక్షణ కోసం నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం, పోస్టాఫీసులో తలా రూ.1000 నగదు డిపాజిట్ చేసిన పుస్తకాలను అందజేయడమే కాకుండా పేద విద్యార్థికి అవసరమైన కాలేజీ ఫీజును, ఎగ్జామ్ ఫీజు నిమిత్తం రూ.3500 అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బిపిఎస్ అధినేత బెజవాడ.ప్రకాశరావు, డాక్టర్ బి.సతీష్, పాదర్తి వెంకటేశ్వర్లు, సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ పి.జానకిరామ్, సామాజిక కార్యకర్త మాలకొండా రెడ్డి, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు ఖాదర్ బాషా, జనవిజ్ఞాన వేదిక రమణయ్య, సంస్థ అధ్యక్షుడు సురేంద్ర, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నాటి ముఖ్య అతిథులు బెజవాడ.ప్రకాష్ రావు, డాక్టర్ సతీష్ కుమార్‌లు మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా పేదపిల్లలకు సంరక్షణ అందించడమే కాకుండా వారి భవిష్యత్తుకై పిల్లల పేర్లు మీద పోస్టాఫీసులో ప్రతి నెలా రూ.1000 జమ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ గత నెలలో 10 మంది పిల్లలను సంరక్షణకై తీసుకున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెలలో 8 మంది పిల్లలను సంరక్షణకై తీసుకున్నట్లు తెలిపారు. బెజవాడ.ప్రకాష్ రావు ముగ్గురు పిల్లలను డాక్టర్.బి.సతీష్ కుమార్ ఒకరిని, పాదర్తి.వెంకటేశ్వర్లు ఇద్దరినీ, చిన్నారి కొత్త.సంజనా క్రిష్ణ ఇద్దరినీ సంరక్షణ కోసం తీసుకున్నారన్నారు. ఈ సందర్భంగా పేద పిల్లలకు విద్య వైద్యం సంరక్షణ అందించేందుకు సాయం అందజేయడానికి ముందుకు వచ్చిన దాతలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు.

జెడ్‌పిటిసికి మాతృవియోగం

ప్రజాశక్తి-సీతారామపురం : జెడ్‌పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డికి శనివారం మాతృవియోగం కలిగింది. చెరుకుపల్లి లక్ష్మమ్మ మరణించడంతో చిన్న నాగంపల్లి గ్రామంలోని రమణారెడ్డి కుటుంబాన్ని మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

వ్యక్తిగత మరుగుదొడ్లను వాడాలి

ప్రజాశక్తి-సీతారామపురం : ప్రజలు తప్పకుండా వ్యక్తిగత మరుగుదొడ్లనే వాడాలని మారంరెడ్డిపల్లి సర్పంచి గాజులపల్లి భారతిచంద్‌రెడ్డి సూచించారు. శనివారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా వారు మారంరెడ్డిపల్లి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించి అనంతరం మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించడం ద్వారా కుటుంబ, సమాజ ఆరోగ్యం పెంపొందించడానికి సహకరించిన వారవుతారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాదర్ పాషా, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : మండలంలోని మహిమలూరు గ్రామ ఉన్నత పాఠశాలలో శనివారం ఎంపిడిఓ సి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రపంచ మరుగు దొడ్ల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి వారితో స్వఛ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు ఇస్మాయిల్, పంచాయతీ కార్యదర్శి పి.భాస్కర్, ఇంజినీరింగ్ సహాయకులు ఎం.రఘు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని విశ్వనాథరావుపేట పంచాయతీ వీధులలో స్వచ్ఛత రన్ కార్యక్రమాన్ని శనివారం అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇఒపిఆర్‌డి శ్రీదేవీ, సర్పంచ్ గండూరి మంజుల, కార్యదర్శి షేక్.మహబూబ్ బాషా ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్లు సుధీర్, చిలక జయరాం, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎపిఎన్‌జిఒ

ప్రజాశక్తి-కలిగిరి : వింజమూరు తాలూకా యూనిట్ వింజమూరు, కలిగిరి, కొండాపురం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని ఎపి ఎన్‌జిఒ వింజమూరు యూనిట్ అధ్యక్షులు వెలుగోటి మధు పేర్కొన్నారు. వింజమూరులోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో శనివారం యూనిట్ పాలకవర్గం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలకు ఎన్నికల అధికారిగా ఉదయగిరి ఎపి ఎన్‌జిఒ యూనిట్ అధ్యక్షులు బొమ్మతట్టు శ్రీహరి, సహాయ ఎన్నికల అధికారిగా ఉదయగిరి తాలూకా యూనిట్ ప్రధాన కార్యదర్శి షేక్.రియాజ్ వ్యవహరించారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా ఈ కరుణమ్మ పర్యవేక్షించారు. నూతన పాలకవర్గం అధ్యక్షునిగా కలిగిరి మండల విస్తరణ అధికారి వెలుగోటి మధు, ప్రధాన కార్యదర్శిగా నరసయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా రాచూరి సురేష్, ఉపాధ్యక్షులుగా కె.పద్మావతి, షేక్ సుభాని, ఎ.వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శులుగా వై.శేషాద్రి, డి.అజయ్ కుమార్, ఎ.దీప్తి, మహిళా జాయింట్ సెక్రటరీగా టి.పద్మావతి, కోశాధికారిగా షేక్. షఫీ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వింజమూరు ఉప ఖజానా శాఖ అధికారి దయాకర్, ఇలియాజ్, ఉదయగిరి యూనిట్ ప్రధాన కార్యదర్శి రియాజ్, వింజమూరు దయాకర్, మండల పరిధిలోని ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నియోజకవర్గ ఎన్‌జిఒ అసోసియేషన్ నూతన కార్యవర్గం శనివారం పట్టణంలోని మెడికల్ అధికారి వారి కార్యాలయంలో ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా తోట మల్లికార్జున రావు, సహాయ ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగుండ్ల మధు ఆధ్వర్యంలో ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్షులుగా బి.శైలజా, గౌరవ అధ్యక్షులుగా సిద్ధం సుధాకర్, కార్యదర్శిగా బి.చంద్రశేఖర్, అసోసియేట్ అధ్యక్షులుగా ఉత్తయ్య, గోవర్ధన్, రోషిద్ సంయుక్తంగా కార్యదర్శులుగా మైథిలి, బషీర్, చంద్రశేఖర్, మహిళా సంయుక్త కార్యదర్శిగా భాగ్యలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గ్రంధాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆత్మకూరు సిటిజన్ ఎం కోటేశ్వర్రావు గ్రంథాలయం ఇన్‌ఛార్జి శ్రీనివాసరావు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మేధా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను తిలకించారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలం, పడుగుపాడు గ్రామ పంచాయతీలోని యరబాల కష్టారెడ్డి కౌసల్యమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఆధ్వర్యంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా ట్రాన్స్‌ఫర్మేషన్ (పరివర్తన) అనే అంశంపై అతిథి ఉపన్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.పి.లక్ష్మి ప్రసన్న, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రాంప్రసాద్, డాక్టర్ ఒ.శేషయ్య, గ్రంథాలయ అధికారి డాక్టర్ నరసాపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-కోవూరు : బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో సైడ్ కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉండడాన్ని శనివారం ఉదయం స్థానికులు గమనించారు. మతి స్థిమితం లేని వ్యక్తి ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందినట్లు తెలుస్తోంది. పోలీసుల సమాచారం మేరకు..తాగిన మత్తులో ప్రమాదవశాత్తు జరిగిందా లేక ఎవరైనా కొట్టి పడేశారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కాలువలో నుంచి మృతదేహాన్ని వెలుపలకు తీసి అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సైకిల్‌ను ఢీకొన్న బైక్

ప్రజాశక్తి-కోవూరు : సైకిల్‌ను బైక్ ఢీకొనడంతో వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ సంఘటన బుచ్చిరెడ్డిపాళెం జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. నెల్లూరు నుంచి బైక్‌పై వస్తున్న వ్యక్తి జాతీయ రహదారిపై హోండా షోరూం వద్ద సైకిల్‌పై వస్తున్న బాలుడును ఢీకొంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు గాయాలైన వారిని 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ప్రజా పోరాటాలకు సిద్ధమవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి-దగదర్తి

కార్మికులు, కర్షకులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా ప్రజా పోరాటాలకు సిద్ధమవ్వాలని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్‌కె రెహనాబేగం, గోనె దయాకర్, గోపి, అల్లాడి గోపాల్ ఆధ్వర్యంలో సిఐటియు మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అమలు పరుస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

సమస్యల పరిష్కారాని పోరాడే విధంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్‌కోడ్ చట్టాలను సవరిస్తూ చేసిన ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలన్నారు. ఆ చట్టాల వల్ల భవన నిర్మాణ కార్మికులు, అంగన్‌వాడీ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశా వర్కర్లు, ఆటో కార్మికులు సమస్యలకు గురవుతారని తెలిపారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా గరికపాటి విజయమ్మ, కర్ర పోలయ్య, సహాయ కార్యదర్శి వంటేరు సుధాకర్, ఉపాధ్యక్షులు మహేష్, మరో ఏడుగురితో కమిటీ ఎన్నికైనట్లు తెలియజేశారు. కార్యక్రమంలో నారాయణ పురం సిపిఎం శాఖ నాయకులు చల్లా మాల్యాద్రి, మారుబోయిన వెంకట రమణయ్య, గొలపల్లి రామయ్య, గోపసాని మధు, మురికం శీనయ్య, గొల్లపల్లి వెంకయ్య, ఉప్పలపాడు శాఖ సిపిఎం నాయకులు విద్యాచరణ్, రాము, గిరి, రవి, అనంతవరం శాఖ సిపిఎం నాయకులు గోపసాని రమేష్, పెరికల మాల్యాద్రి, దేవా, దామవరం శాఖ మందా శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతగా తీసుకొని కొట్టాలపల్లి సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి కోరారు. శనివారం స్థానిక కొటాలపల్లి సొసైటీ ఆవరణంలో అఖిలభారత 69వ సహకార వారోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయని ముఖ్యంగా వారోత్సవాలను పురస్కరించుకొని రైతులకు కేంద్ర సహకార బ్యాంకు ద్వారా రుణాలు గరిష్టంగా మూడు లక్షల రూపాయలను మంజూరు చేస్తుందన్నారు. లక్షకు 0 శాతం, 3 లక్షలకు 7 శాతం వడ్డీతో రుణాలు మంజూరు చేస్తారన్నారు. దీర్ఘకాలిక రుణాలు యూనిట్ ధరను అనుసరించి డైరీ గొర్రెలు పెంపకం ట్రాక్టర్ కొనుగోలు బోరు బావి మోటారు భూమి చుట్టూ కంచ భూమి అభివృద్ధికి ఉద్యానవన పంటలకు యూనిట్‌కి అనుసరించి కాల వ్యవధికి ఐదు సంవత్సరాల నుండి 9 సంవత్సరాలు వరకు తీసుకున్న రుణాన్ని 9శాతం వడ్డీ చెల్లించాల్సి ఉంటుందన్నారు.

మొక్కను నాటుతున్న దృశ్యం

అలాగే గృహ నిర్మాణ తణకా స్థిరాస్తి తాకట్టు పెట్టుకొని రుణాలు మంజూరు చేస్తున్నారని 11శాతం వడ్డీ 72 నెలల్లో పూర్తి చేయాలన్నారు. ఎల్‌టిల్లోనూ ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున లోన్ మంజూరు చేయనున్నారు. ఈ అవకాశాన్ని సొసైటీ పరిధిలోని రైతుల ఉపయోగించుకోవాలన్నారు. ముందుగా సొసైటీ అధ్యక్షులు మూలే.వినయ్‌రెడ్డి సహకార బ్యాంక్ జెండాను ఆవిష్కరించారు అనంతరం సొసైటీ మెంబర్ సర్పంచులు మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎపిఎం శకునాలపల్లి సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మూలే సుబ్బారెడ్డి, అక్కుల రెడ్డి, ఎంపిటిసిలు గొల్లపల్లి తిరుపతయ్య, సుభాన్, కమిటీ మెంబర్ శ్రీనివాసులురెడ్డి, సిఇఒ పోలయ్య, నాయకులు కృష్ణారెడ్డి, వెంగళరెడ్డి, పవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొఫెసర్‌గా రాజేంద్రప్రసాద్ నియామకం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చుంచులూరు గ్రామానికి చెందిన వనం రాజేంద్రప్రసాద్ కడప ప్రభుత్వ మెడికల్ కాలేజీ టాన్స్ ప్యూ జీఎన్ మెడిసిన్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. ఆయన తిరుపతి ఎస్‌వి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేసి, పంజాబ్‌లో ఎమ్‌డి చేశారు. రాజేంద్రప్రసాద్ అదే గ్రామానికి చెందిన గ్రామ రెవెన్యూ సహాయకులు వనం నరసింహులు కుమారుడు. ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కావడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు, బంధుమిత్రులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

తక్కువ ఖర్చుతో గుండెకు శస్త్ర చికిత్స

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న డాక్టర్ ప్రభాకరనాయుడు

అతి తక్కువ ఖర్చుతో హృద్రోగ వైద్యులు డాక్టర్ జయరాం అతి కష్టమైన గుండె సంబంధిత వ్యాధులకు నూతన పద్ధతులతో శస్త్ర చికిత్సలు చేస్తున్నారని, డాక్టర్ ప్రభాకర్‌నాయుడు పేర్కొన్నారు. శనివారం కావలి డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్‌లో రమేష్ సంఘమిత్ర హాస్పిటల్స్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో పత్రిక విలేఖరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ డాక్టర్ జైరామపై కి గుండెవ్యాధుల శస్త్ర చికిత్సలో మంచి నైపుణ్యం అనుభవం ఉందన్నారు. ఆయన ఇప్పటివరకు 9000మందికి వివిధ రకాల గుండె ఆపరేషన్లు విజయవంతంగా చేశారని తెలిపారు. ప్రత్యేకంగా గుండెపోటు వచ్చిన వారికి అత్యవసరంగా, యాంజియోగ్రామ్ చేసి ఆపరేషన్ చేస్తారన్నారు. డాక్టర్ జయరామ్‌పై మాట్లాడుతూ ఎవరూ భయపడకుండా, కావలికి దగ్గరగా ఉన్న ఒంగోలు రమేష్ సంఘమిత్ర హాస్పిటల్ సేవలు అవసరమైనవారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రముఖ గుండె వ్యాధినిపుణులు, కార్డియో తోరాసిక్, వ్యాస్కులర్ సర్జరీ, డాక్టర్ జయరామ పైటి, డాక్టర్ బికాష్ సాహు ఎమ్‌డి, డి ఎన్ బి . డాక్టర్ ముకేశ్, డాక్టర్ శివకుమార్, ఆర్థోపెడిక్, డాక్టర్ సుధీర్ కుమార్, కార్డియాలజిస్ట్, డాక్టర్ హరికుమార్ రెడ్డి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌లు హాజరయ్యారు.

కలుషిత నీరు సరఫరా

ప్రజాశక్తి-అల్లూరు : అల్లూరు నగర పంచాయతీలో వాటర్ ట్యాంకు నుండి సరఫరా అయ్యే తాగునీరు కలుషితం కారణంగా ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ తాగునీరులో అధికంగా నురగ, రంగు మారి కుల్లులతో కూడిన పలు వ్యర్థాలు సరఫరా కావడంతో అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే టైఫాయిడ్, డయేరియా రోగాల బారిన పడుతున్నట్లు వివరించారు. ప్రధానంగా పాత పంచాయతీ సమీపం పోలీస్ క్వార్టర్స్ వద్ద సరఫరా అవుతున్న మంచి నీటిపై మహిళలు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. వాటర్ ట్యాంకులు క్లీన్ చేయక పోవడంతో డికాషన్ రంగులో తాగునీరు కొళాయిల ద్వారా వస్తున్నాయంటూ తెలిపారు. ఇప్పటికే సీజనల్ వ్యాధులతో అల్లాడుతున్నామని బోరున విలపించారు. ఇకనైనా నగర పంచాయతీ అధికారులు సత్వరమే చర్యలు చేపట్టి నీళ్ల ట్యాంకులు శుభ్రపరచాలని కోరుతున్నారు.

ఆధార్ కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఆధార్ క్యాంపును శనివారం అల్లూరు నగర పంచాయతీ కమిషనర్ ఫణికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలని తెలియజేశారు. ఆధార్ ఉన్న ప్రతి ఒక్కరూ అప్డేట్ చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

మాజీ సిఎం చంద్రబాబుపై నల్లపరెడ్డి విమర్శలు

ప్రజాశక్తి-కొడవలూరు

కర్నూలు పర్యటనలో బూతు పురాణమేమిటి బాబూ..అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చంద్రబాబును ఎద్దేవా చేశారు. మండలంలోని నాయుడుపాలెంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన చంద్రబాబు బూతు పురాణంపై విరుచుకుపడ్డారు. కర్నూలులో హైకోర్టుకు అడ్డుపడుతున్నందుకే న్యాయవాదులు, మేధావులు న్యాయ బద్ధంగా నిరసన తెలిపారని, అందకే తెగ బాధ పడిపోతూ ఇష్టానుసారం బూతులు వల్లించడమేమిటని చంద్రబాబును ప్రశ్నించారు. అమరావతి చుట్టూ అనుచరులతో భూములు కొనిచ్చి రూ.కోట్లు రాబట్టుకోవాలన్న నీ కోరిక తీరడం లేదనే ఆవేదనతో తిట్ల పురాణానికి దిగుతున్నావన్న విషయం అందరికీ తెలుసునన్నారు. సభ్యత లేకుండా మాట్లాడుతూనే సభ్యత గురించి ఎలా మాట్లాడతావని అడిగారు. బస్సులు తగులబెట్టమన్న నీవు కాదా రౌడీ!: పరిటాల రవి హత్య జరిగినప్పుడు తాను టీడీపీ ఒంగోలు జిల్లా ఇన్‌ఛార్జిగా ఉన్నానని చంద్రబాబు స్వయంగా ఫోన్ చేసి బస్సులు తగుల బెట్టండి. అంగళ్లు ధ్వంసం చేయండని చెప్పారని తెలిపారు. ఈ విషయం బాబు స్వయాన తోడల్లుడు దగ్గుపాటి వెంకటేశ్వరరావు చెప్పగా ఆవీడియో సోషల్ మీడియాలో ఇప్పటికీ వైరల్ అవుతోందన్నారు. ఈ వీడియోను చంద్రబాబు ఒకసారి చూస్తే రౌడీ ఆయనో లేక ముఖ్యమంత్రో తెలుస్తుందని చెప్పారు. బాబు సొంత జిల్లా చిత్తూరులో ఎవరిని అడిగినా రౌడీ ఎవరో బ బాహాటంగానే చెబుతారన్నారు. చంద్రబాబు

మాట్లాడుతున్న ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

ఒకప్పట్లో రైల్వే స్టేషన్లో జేబులు కొట్టేవారని మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు చెప్పిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. సమావేశంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, వైస్ ఎంపీపీ మారంరెడ్డి సుజాతమ్మ, సర్పంచ్ మాగుంట మమత, నాయకులు మారంరెడ్డి నారసింహారెడ్డి, మాగుంట గిరిధర్ రెడ్డి, చింతా చలపతి పాల్గొన్నారు.

చంద్రబాబు వ్యాఖ్యలు అభ్యంతరకరం : వైసిపి

ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్ : 40యేళ్ల రాజకీయ జీవితం తనది అని చెప్పుకుంటున్న ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు తీవ్ర నిరాశతో అభ్యంతరకర మాటలు మాట్లాడుతున్నారని వైసిపి నాయకులు అన్నారు. పట్టణంలోని ఎంఎల్ఎ కార్యాలయం ఎంజిఆర్ సమావేశ మందిరంలో శనివారం పట్టణ పార్టీ నాయకుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రెండు రోజులుగా కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న చంద్రబాబు కారణాలు లేకుండానే ప్రభుత్వాన్ని, అధికార పక్షాన్ని విమర్శిస్తున్నారని తెలిపారు. నిజమైన రాజకీయ నాయకుడు అయితే రానున్న ఎన్నికల్లో తాను ప్రజలకు ఏమి చేయనున్నారో అవి చెప్పాలి కానీ కేవలం ముఖ్యమంత్రిని తిట్టడమే అజెండాగా ఆ జిల్లాలో పర్యటిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇవే చివరి ఎన్నికలు అని నిరాశ, నిస్పృహలతో చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇలా మాట్లాడితే ఉన్న 23 సీట్లు కూడా రావని, ముఖ్యంగా వైసిపి కార్యకర్తలను, ముఖ్యమంత్రిని కొడతా అంటూ ప్రకటించడం ఆయన తెలివిలేని తనానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు డాక్టర్ కేవీ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, ఇందూరు వెంకటరమణారెడ్డి, ఎస్‌సిసెల్ అధ్యక్షుడు, కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కలామ్, తదితరులున్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : రాయలసీమలో చంద్రబాబు నాయుడు మాట్లాడిన మాటలు మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయని మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు పేర్కొన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపిటిసి మేకల శ్రీనివాసులు మాట్లాడుతూ రాయలసీమలో చంద్రబాబు నాయుడు మాట్లాడడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉదయ్‌కుమార్, అంకులయ్య, ఎకె సుందర్‌రాజ్, తోటపల్లిసాగర్, నాయబ్ రసూల్, పాపయ్య, తోటపల్లి మురళి, షమీవుల్లా, నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని బండగాని పల్లి పంచాయతీలో బిజ్జంపల్లిలో శనివారం గ్రామ సచివాలయాన్ని ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతికుమారి ప్రారంభించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మితమైన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించి విస్తత పర్యటన గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడప ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన కంచంరెడ్డి అంకిరెడ్డి భార్య పేరమ్మ అనే ముసలవ్వకు పింఛన్ రాలేదని తెలుసుకున్న ప్రచార కార్యదర్శి శాంతి కుమారి చలించి పోయి వెంటనే ఆర్థిక సహాయంగా రూ.5వేల నగదు అందజేశారు. గ్రామంలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, పంచాయతీ రాజ్ డిఇ సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు మూలే వినయ్‌రెడ్డి, ఎంపిటిసిలు కాకు విజయ, గొల్లపల్లి తిరుపతయ్య, సర్పంచులు కల్లూరి వెంకటేశ్వర్‌రెడ్డి, గౌస్ మొహిద్దీన్, మాజీ సర్పంచులు కానుక పెంట ఓబుల్ రెడ్డి, ఆక్కుల రెడ్డి, నాయకులు కల్లూరి కృష్ణారెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళా ఆరోగ్య వికాస్

ప్రజాశక్తి-సీతారామపురం

స్థానిక వేదగర్భ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం మహిళా ఆరోగ్య వికాస్ కార్యక్రమం నిర్వహించారు. చిన్న జీయర్ స్వామి మంగళ శాసనాలతో వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్య వికాస్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 127 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్, వైసిపి రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి పి.సి. అల్లూరు రాజు, మాజీ ఎంపిపి ఎన్.అబ్రహం, మాజీ వైస్ ఎంపిపి రామిసెట్టి తిరుపతయ్య, పాఠశాల కరస్పాండెంట్ బొల్లు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఎఫ్‌టిఒలు అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి

పిఎంఎవైజి వైఎస్ఆర్ ఆవాస్ దివాస్‌లో మంజూరైన ఇళ్లకు కొటాలపల్లి సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి ప్రొసీడింగ్ ఎఫ్‌టిఒ పత్రాలను అందజేశారు. శనివారం పట్టణంలోని బిట్-2 సచివాలయం పరిధిలోని ఎస్‌సి కాలనీలో 2021-2022 ప్రధానమంత్రి ఆవాస్య యోజన గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన సదస్సును గృహ నిర్మాణ శాఖ ఎఇ రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపిపి సొసైటీ అధ్యక్షులు మూలే పద్మజావినయ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన వైఎస్ఆర్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఎఫ్‌టిఒ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని త్వరగా ఇంటిని పూర్తి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ మూలే సుబ్బారెడ్డి, ఎంపిటిసిలు గొల్లపల్లి తిరుపతయ్య, సుభాన్, సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వెంగళరెడ్డి, పవన్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ హర్ష చెన్నరాయుడు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహనత

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని సీతారామపురం, బసినేనిపల్లి గ్రామ పంచాయతీలలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన కార్యమం నిర్వహించారు. లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీ, ఎఫ్‌టిఒలు ఇచ్చారు. లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి, సీతారామపురం సర్పంచి కొడవటికంటి భాగ్య కుమారి, మండల వైసిపి కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, హౌసింగ్ ఎఇ రామకృష్ణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ చెన్నరాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వర కళాశాలలో ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి-కొడవలూరు

శ్రీవేంకటేశ్వర కాలేజ్ మేనేజ్మెంట్ 2021 అడ్మిషన్ రెండవ సంవత్సరపు విద్యార్థుల ఆధ్వర్యంలో 2022 బి.టెక్, ఫ్రెషర్స్ డే "నార్త్ రాజుపాలెం లోని స్వాగత్ పంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ పి.కుమార్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్ డాక్టర్ పెనుబల్లి బాబునాయుడు మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్య వత్తి పరమైన సాంకేతిక విద్య అనీ, సాంకేతిక వత్తి విద్య జాతీయ సంస్థల ఉత్పత్తికి పరిశ్రమలు ఐటి సర్వీసులు విద్యుత్, ఎలక్ట్రికల్ సాంకేతిక ప్రాజెక్టుకు ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు తమ కాలేజీలో విద్యను అధ్యయనం చేసేటప్పుడు వారి సీనియర్ విద్యార్థుల సహకారం సలహాలు అత్యంత కీలకమన్నారు. అందుకు అనుగుణంగా మొదటి సంవత్సరపు బీటెక్ విద్యార్థులను రెండవ సంవత్సరపు బీటెక్ విద్యార్థులలో సంప్రదించే సేవ గీతిక లాంటి కార్యక్రమం ఈ ఫ్రెషర్స్2022 అని తెలిపారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులు డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, డాక్టర్ అరుణ్ కుమార్ ప్రసంగించారు. కాలేజీ డైరెక్టర్ అడ్మిషన్ కష్ణ చైతన్య, కష్ణగళ్ల నేతత్వంలో సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు.

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా నా కక్షిదారు అయిన **వాడా శారదమ్మ,** భర్త **రామలింగారెడ్డి,** నివాసము పుండరీకాంక్షయ్య వీధి, బాలాజీనగర్,నెల్లూరుటౌన్ నివాసి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. టి.పి. గూడూరు మండలము చిన్న చెరుకూరు గ్రామములో ఆ గ్రామ నివాసి అయిన కోడూరు వెంకట శేషారెడ్డి తండ్రి లేట్ రంగారెడ్డి గారి దగ్గర సర్వే నెంబర్లు 237/1,237/2,238డి మరియు 235 లోని లే అవుట్ నందు ప్లాటు నెంబర్లు 6, 9, 8, 7, 21,20,19,18,17,10 ప్లాట్లులో సుమారు 286 అంకణములును కొనుగోలుచేసి విక్రయ సుద్ద పత్రము లు తేది:01-02-2014 నందు రిజిష్టరు చేసుకొని ఆమె స్వాధీనములో ఉంచుకొని ఉండగా తేది:18-04-2022 లో సదరు పత్రములను బ్యాగ్‌లో పెట్టుకొని జెరాక్స్ తీయించుటకు ట్రంకు రోడ్డు నందుకు వచ్చి జెరాక్స్ తీసుకొని తిరుగు ప్రయాణములో మరలా బాలాజీనగర్‌లోని మా ఇంటికి ఆటోలో వచ్చి మా వీధి చివరనదిగి ఒరిజినల్ పత్రములు కూడా జెరాక్స్ పత్రములో ఉన్న సంచిలో ఉన్నాయని ఉద్దేశముతో ఆటోదిగి కొద్ది దూరము వెళ్ళి సదరు జెరాక్స్ కాపీలు ఉన్న సంచిని పరిశీలించగా ఒరిజినల్స్ డాక్యుమెంట్లు కనిపించనందున వాటికొరకై నా కక్షిదారురాలు ప్రయాణించిన ఆటో కొరకు విచారించగా సదరు ఆటోను గురించి సరియైన సమాచారము లేనందున ప్రయత్నించి కూడా కనిపించనందున చుట్టుప్రక్కల వారిని విచారించగా సదరు ఆటో అప్పుడే అక్కడి నుంచి వెళ్ళిపోయినదని తెలిపినారు. అందు మీదట నేను సదరు విషయము నెల్లూరు 6వ నగర పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేసి ఉన్నాను. అయినను ఇంత వరకు సదరు ఒరిజినల్ విక్రయ పత్రములు పోలీసు వారి ప్రయత్నములో కూడా అందుబాటులోనికి రానందున నా కక్షదారురాలు పత్రిక ముఖముగా విజ్ఞప్తి చేయడంఏమనగా ఈక్రింది తెలిపిన విక్రయ దస్తావేజులు ఎవ్వరి స్వాధీనములో ఉన్న యెడల ఈ క్రింది చిరునామాకు చేరవేసినయెడల వారి రూ.5,000/- రూపాయలు నగదు పారితోషికముగా చెల్లించగలవారము. అట్లు లేనియెడల ఎవ్వరైనా పై తెలిపిన విక్రయద స్తావేజులను స్వాధీనములో ఉంచుకొని ఆ పత్రములను అదునుగా చేసుకొని పై తెలిపిన ఆస్థిని అన్యక్రాంతము చేసినయెడల చట్టరీత్యా చెల్లనేరదు. తదుపరి పైతెలిపిన విక్రయ దస్తావేజులు ఉత్తరోత్తర కనిపించవని భావించి వాటి స్థానములో నకళ్ళను రిజిస్ట్రారు ద్వారా నా కక్షి దారులు పొంది వాటినే సరిఅయిన విక్రయ పత్రము లుగా భావించి. తదుపరి కార్యక్రములను జరుపుకొను టకు నాకక్షిదారులు పూర్తిగా చట్టబద్ధత కలిగియున్నారు. విక్రయ దస్తావేజు డాక్యుమెంటు నెం.342/2014, 345/2014, 344/2014,343/2014,351/2014,350/2014, 349/2014, 348/2014, 347/2014, 346/2014.

ఇట్లు
జి. జయచంద్ర రాజు, బి.కాం., బి.ఎల్.,
అడ్వకేట్
రూమ్ నెం.9, మొదటి అంతస్తు, ఎస్‌విఎస్ కాంప్లెక్స్,
నెల్లూరు -1, సెల్: **94403 78313.**

వర్షాలకు నగర రహదారులు జలమయం

ప్రజాశక్తి-నెల్లూరు

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి. ఈ వర్షాల కారణంగా నగరంలోని ప్రధాన రహదారీపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇక కావలిలో వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని అండర్ బ్రిడ్జి, విజయమహల్ గేటు సమీపంలోని అండర్ బ్రిడ్జి, మాగుంట లే అవుట్ ప్రాంతంలోని అండర్ బ్రిడ్జిలు నీటితో నిండిపోయాయి. ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని అండర్ బ్రిడ్జిలోని వర్షపు నీటిలో ప్రయివేట్ బస్సు చిక్కుకుపోయింది. వర్షపు నీరు జాతీయ రహదారిపై భారీగా నిలిచిపోవడంతో వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయం నుంచి మినీ బైపాస్ రోడ్డు మీదుగా మాగుంట లే అవుట్‌లో ఉన్న వైసిపి జిల్లా కార్యాలయానికి చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. గుడ్లూరు మండల పరిధిలోని ఉప్పటేరుకు గండ్లు పడ్డాయి. ఇదిలా ఉంటే వాతావరణ శాఖ అధికారులు బంగాళా ఖాతంలో మరో అల్పపీడనం సంభవించిందని, దీని కారణంగా సోమవారం, మంగళవారం ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో భారీగా వర్షం కురుస్తుందని ప్రకటన విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు స్పందించి వర్షపు నీరు రహదారులపై నిలవకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అదే సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ ప్రాజెక్టును ప్రయివేటీకరణ చేసేందుకు 22 నుంచి టెండర్లను ఆహ్వానిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది. ఈ ప్రకటన రద్దు చేయాలని, ప్రయివేటీకరణ ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని ఎపి జెన్కో జెఎసి, పరిరక్షణ కమిటీలు సంయుక్తంగా విజ్ఞప్తి చేస్తున్నాయి. ప్రభుత్వం స్పందించకపోతే మంగళవారం ఎపి జెన్కో థర్మల్ ప్రాజెక్ట్ ఎదుట కార్మికులు, భూ నిర్వాసితులు, స్థానికులు ధర్నా కార్యక్రమం చేపడతామని ప్రభుత్వానికి ఇప్పటికే విజ్ఞప్తి చేశాయి.

ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణలో భాగంగా 2019 నాటికి పట్టభద్రులైన వారు, ఉపాధ్యాయ వృత్తిలో ఉంటున్న వారు ఎన్నికల నియమనిబంధనలను అనుసరించి ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించింది. అయితే ఈ ఓటర్ల పేర్ల నమోదులో పలు అక్రమాలు చోటు చేసుకున్నాయని అధికారపక్షం తప్ప మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు గోలగోల చేస్తున్నాయి. ఓటర్లుగా పేర్లు నమోదు చేసే క్రమంలో దరఖాస్తులు పరిశీలన చేసే సమయంలో కూడా అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, అధికార పక్షం తీసుకొస్తున్న ఒత్తిడులకు అధికారులు తలొగ్గి అక్రమంగా అధికార పార్టీ అభ్యర్థి గెలుపుకు సహాయ సహకారాలందిస్తున్నారని పలు రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఎన్నికల సంఘం తన నిబంధనల మేరకు దరఖాస్తులు పరిశీలన చేసి నిజమైన, అర్హత కలిగిన వారిని మాత్రమే ఓటర్లుగా చేర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.

వీక్షణం

దుప్పట్లు, పండ్లు వితరణ

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని కచేరీమిట్టకు వెళ్లే దారిలో ఫైర్ ఆఫీస్ గోడకు అనుకోని గత 6నెలలుగా అక్కడే పట్టలు కట్టుకొని నివాసం ఉంటున్న పేదవారికి హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం పండ్లు, దుప్పట్లు వితరణగా అందజేశారు. కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్.ఫనీభాషా, గౌరవ సలహాదారులు సిరాజ్ మొగల్, సంస్థ సభ్యులు చేవూరు.ప్రభయ్య, జాగర్లపూడి.సాయిశివ, తదితరులు పాల్గొన్నారు.

22న జగనన్న క్రీడా పోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆంధ్రప్రదేశ్ క్రీడల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న క్రీడలు 22వ తేదీ మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆత్మకూరు స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. 17 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు పాల్గొనాలన్నారు. కావున ఆసక్తి కలిగిన యువతీ యువకులు వయసు ధ్రువీకరణ పత్రాలు తీసుకొని హాజరుకావాలని తెలిపారు. కార్యక్రమానికి మన ప్రియతమ నాయకులు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డిలి హాజరవుతారన్నారు. మరిన్ని వివరాల కోసం ఆత్మకూరు నియోజకవర్గ జగనన్న క్రీడా సెక్రటరీ పి.తిరుపతయ్య ఫోన్ నెంబర్‌ను 8008685873 సంప్రదించాలని ఎంపిడిఒ శ్రీనివాసులు తెలిపారు.

పాస్‌పోర్టు పోయినది

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, మినీ బైపాస్ రోడ్డు, శ్రీనగర్ కాలనీ, శ్రీనిలయా రెసిడెన్సీ, 2వ ఫ్లోర్ ఫ్లాట్ నెం.205 చెందిన **వంగపూరి లత,** తండ్రి **పెంచలయ్య** కు సంబంధించిన **పాస్‌పోర్ట్ నెం.P3938524** కు చెందిన పాస్‌పోర్ట్ పోయినది. ఇంటి దగ్గర నుండి వేదాయపాలెంకు వెళుతుండగా పోయినది. ఎవ్వరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు.

ఇట్లు
వంగపూరి లత, తండ్రి పెంచలయ్య,
ఫ్లాట్ నెం.205, 2వ ఫ్లోర్, శ్రీనిలయా రెసిడెన్సీ,
శ్రీనగర్ కాలనీ, మినీ బైపాస్ రోడ్డు,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.